RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 282 పేజీలు - 08 గురువారం 04 సెప్టెంబర్ 2025

## కెసిఆర్ వదిలిన బాణం కవిత


### పిసిస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 03:** కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు-యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

### హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 03:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజం జాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి మిగతా2లో...

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

### కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3:** హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు మిగతా2లో...

## చట్టాలు చేసేది గవర్నర్లు కాదు


### అది రాష్ట్ర అసెంబ్లీల పరిధిలోనిది
### సుప్రీంకోర్టులో రాష్ట్రాల వాదన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీం కోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియ చేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయ మూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వం లోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

### ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
### కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 03:** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు- 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా మిగతా2లో...

## భారత్ సుంకాలతో చంపేస్తోందట..

### - ట్రంప్ నోట జూటా మాట..!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విషయంలో అసత్యపు వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుంచి పలు దేశాలపై సుంకాల భారం మోపుతూ బెదిరింపులకు పాల్పడుతున్న ట్రంప్.. భారత్ తమను మిగతా2లో...

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 03:** బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంట నక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు.. తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం మిగతా2లో...

## నేను ప్రజల వెనకే ఉన్నా...

### - నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్


2లో

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

### ఫోన్ ట్యాపింగంపై ఎందుకు అడగడం లేదు
### మీడియాతో మంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్,సెప్టెంబర్3:** కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా మిగతా2లో...

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు


### కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందు వల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో మిగతా2లో...

## భగ్గుమంటున్న బంగారం ధరలు

### - లక్షా పదివేల దిశగా పరుగులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మిగతా2లో...

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి..కమిటీ- సభ్యుల తో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగ తం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

## చట్టాలు చేసేది గవర్నర్లు కాదు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ కొనసాగించింది. ధర్మాసనం పశ్చిమ బెంగాల్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల వాదనలు ఆలకించింది. బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో పెట్టే విచక్షణాధికారం గవర్నర్లకు ఉండడాన్ని ఈ రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు తప్పనిసరిగా సంతకం చేయాలని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్రం ఆ చట్టాన్ని రద్దు చేయవచ్చని లేదా కోర్టులో సవాలు చేయవచ్చని ఆయన తెలిపారు. కాని ప్రజాభీష్టాన్ని గవర్నర్ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తన వ్యక్తిగత సంతృప్తి ఆధారంగా గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి అనుమతిస్తున్నట్లు ఆర్టికల్ 200లో ఏ నిబంధన చెప్పలేదని ఆయన వాదించారు.బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం వల్ల కేంద్రం-రాష్ట్ర మధ్య ఘర్షణలను పెంచుతుందని, ప్రజాస్వామ్యానికి ఇది ముప్పుగా పరిణమించగలదని హిమాచల్ ప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ శర్మ హెచ్చరించారు. కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాలలో రెండు ప్రభుత్వ వ్యవస్థలు ఉండరాదని వాదించారు. రెండు రాజ్యాంగపరమైన పరిస్థితులలో తప్పించి గవర్నర్లు రాష్ట్ర మంత్రిమండలి సూచన మేరకు పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా పెండింగ్‌లో ఉంచలేరని ధర్మాసనం నిర్ద్వంద్వంగా తెలిపింది.

## భారత్ సుంకాలతో చంపేస్తోందట..

(మొదటి పేజీ తరువాయి)

సుంకాలతో చంపేస్తోందని విచిత్ర వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా చైనా, బ్రెజిల్ కూడా తమను సుంకాలతో చంపుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ తీరు 'దొంగే.. దొంగా దొంగా..' అని అరిచినట్టుగా ఉంది.తాజాగా స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్.. తమ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్‌లు విధిస్తున్నాయని విమర్శించారు. భారత్ సుంకాలతో తమని చంపేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమెరికా వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని చెప్పారు. భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించడాన్ని ఆయన మరోసారి సమర్థించుకున్నారు.ట్రంప్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మాపై పలు దేశాలు సుంకాలు విధించాయి. చైనా సుంకాలతో చంపేస్తోంది. సుంకాలతో భారత్ కూడా మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీ సుంకాలు విధిస్తోంది. అందరికంటే ఎక్కువగా సుంకాల గురించి అర్థం చేసుకున్నా. నేను చేపట్టిన చర్యలతోనే ఆయా దేశాలు దిగివస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్. తమ వస్తువులపై సుంకాలు ఉండవని వాళ్లు నాకు చెప్పారు. నేను ఈ చర్యలు తీసుకోకుండా ఉంటే వాళ్లు దిగివచ్చేవారు కాదు. అందుకే సుంకాలు ఉండాలి. ఆర్థికంగా మరింత బలపడతాం' అన్నారు.అదేవిధంగా అనేక దేశాలపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీల్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ స్పందించారు. ఆ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆరోపించారు.

## నేను ప్రజల వెనకే ఉన్నా... నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్

**తొలి అక్షరం/మహబూబ్ నగర్, సెప్టెంబర్ 03:** భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు- చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు-న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు.

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

(మొదటి పేజీ తరువాయి)

చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐ తో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయ పడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు.కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనాలాభంఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## నాంపల్లి కోర్టుకు నాగార్జున

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు-డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు- తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

పన్నా రని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరా బాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ-ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

## భగ్గుమంటున్న బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)



రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె-న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకు న్నారు.. వాటి కోసం కొట్టు-కుంటున్నారని ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటీ, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలి






తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్:03: ఫోటో ఎక్స్ పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని . ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నర్సా గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు... బుధవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలో వన దుర్గ భవాని స్టూడియోలో స్థానిక ఎస్. ఐ శ్రీనివాస్ గౌడ్ . కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప, చేతుల మీదుగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పో వాల్ పోస్టరు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి హైదరాబాదులో సెప్టెంబర్ 19, 20 ,21 తేదీలలో టెక్నాలజీకి సంబంధించిన ట్రైనింగ్ తో పాటు అధునాతన టెక్నాలజీకి సంబంధించిన వివిధ కెమెరాలు పై డెమో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ దేవిదాస్, మాజీ మండల కో ఆప్షన్ గౌస్, నాయకులు దుర్గేష్ ప్రవీణ్ తోపాటు ఫోటోగ్రాఫర్లు ఉమామహేశ్వర్ దాసరిశ్రీకాంత్. రాము తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబిలో అన్ని వర్గాలకు రుణ సౌకర్యం

● మిన్పూర్‌లో అవగాహన సదస్సులో మేనేజర్ జాదవ్ కిషన్



తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్03: రైతులతో పాటు అన్ని వర్గాల వారికి వివిధరకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్ కిషన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో డిసిసిబి బ్యాంక్ కల్పిస్తున్న సౌకర్యాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్నరుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు... అదే విధంగా మహిళ సంఘాలకు 20లక్షల రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల క "న్నా తక్కువ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్ని రకాల లోన్లతో పాటు విద్యార్థులకు స్వదేశీ, విదేశీ విద్య,వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిషన్ తోపాటు బ్యాంకు సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మార్కెట్ గంజిలో యూరియా బ్లాక్ దందా

**చట్ట విరుద్ధంగా ఎక్కువ రేటుకు అమ్ముతున్న వ్యాపారస్తులు**

**ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మార్కెట్ గంజిలో యూరియా బ్లాక్ దందా,చట్ట విరుద్ధంగా ఎక్కువ రేట్ కు అమ్ముతున్న వ్యాపారస్తులు.అవసరమైన వస్తువులు ఇవ్వకుండా, పొటాషియం, గుల్కలు కొంటేనే యూరియా ఇస్తామని చెప్పి అవసరమైన యూరియాను, ప్రభుత్వం నిర్ణయించిన అస్సలు ధరలు కాకుండా అదనంగా రేటును వసూలు చేస్తున్నారు. ఈ రకమైన ధరలతో కూలీల రేట్లు అధికమైనవి, రుణభారం,సాగు ఖర్చులు మరియు పంట పెట్టుబడి వ్యయం పెరుగుతుంది.దీనికీ రైతులు తెలుపుతూ చాల ఇబ్బందీ పడుతున్నారని దీని పైన ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్రా అధ్యక్షులు మేకల బాలు యాదవ్ కోరారు.

# సెప్టెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

**నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**

**సమావేశంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:సెప్టెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు,న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు,మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట,వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐలు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



తొలి అక్షరం/వలిగొండ, సెప్టెంబర్, 3: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో శ్రీ భవాని యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణేశుని విగ్రహ ప్రతిష్ట చేసి పూజలందుకున్న వినాయక మండపం వద్ద రాస బాలమని అంజయ్య ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాస బాలమణి అంజయ్య కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుని కరుణాకర్టాక్షం ఎల్లవేళలా ఉండాలని శ్రీ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవాని యూత్ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చరిత్రాత్మకం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్ అన్నారు.బీసీలపై కాంగ్రెస్ పార్టీకి మాత్రమే నిజమైన చిత్తశుద్ధి ఉందని ఆయన పేర్కొన్నారు.ఇందుకు నిదర్శనంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలుపడమని చెప్పారు.బీసీలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ధర్నాలకే పరిమితమవుతుండగా, "డిల్లీలో జై అంటూ, గల్లీలో నై" అనడం వారి దౌర్భాగ్యాన్ని చాటుతోందన్నారు.దేశంలోనే తొలిసారిగా కుల గణనను తెలంగాణలో చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి, తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతగాని మల్లేశం,బిసి సెల్ మండల అధ్యక్షుడు కట్టేకోల హనుమంతు,బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎద్దు వెంకన్న, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, లోడి రాములు గౌడ్, రంగ స్వామి, కోరే మల్లేష్, బొంత అంజయ్య, కానుకుంట్ల యాదగిరి, ఉగ్గె నరేష్, వెలమకన్నె స్వామి, తవిటి వెంకన్న, పరకాల భాస్కర్, బుడిద శేఖర్, రంగ పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

# పంపకాల్లో తేడా వచ్చింది అందుకే...

● ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్,చామల కిరణ్ కుమార్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బుల సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు.ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్**

తొలి అక్షరం/యాదాద్రి భువనగి రి బ్యూరో, సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి, నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. బుధవారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలో వార్త సేకరణలో భాగంగా పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని,కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.పలు రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి,యువజన,కార్మిక,కర్షక, ప్రజా సంఘాలు,ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలు,మహిళ సంఘాల నాయకులు నిర్వహించే ప్రెస్ వేదిక లేకపోవడంతో ప్రజా సమస్యలను నిర్భయంగా చెప్పడానికి ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవనానికి శ్రీకారం చుట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరియల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, బూడిద బలరాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గోపలగిరి- చర్లపాలెంలో మహా అన్నదానం

**ముఖ్యఅతిథిగా తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి**



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 3: మండలం గోపలగిరి, చర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు.అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్‌కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం -ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈనాడు రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



తొలి అక్షరం/వలిగొండ సెప్టెంబర్ 3 : వలిగొండ మండల ఈనాడు రిపోర్టర్ మైసయ్యకు ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స అయినందున బుధవారం ఆయన నివాసానికి వచ్చి పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సూరకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, వలిగొండ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, బలుగురి నరేష్, మన్యం ప్రకాష్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, పోలేపాక సత్యనారాయణ, కృష్ణ, కాశమల్ల శేఖర్ ఉన్నారు.

## చిర్ల లింగమ్మ పార్థవదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 03: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వరి తల్లి చిర్ల లింగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

## రాజానగరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03: రాజానగరం గ్రామంలో నిరుపేద కుటుంబం అయినా గుండ్రాజు మస్తాన్ రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న స్ఫూర్తితో బీర్ల ఫౌండషన్ చైర్మన్ బీర్ల అనితమ్మ ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కంపరాజు వెంకటేశ్వరరాజు,యూత్ నాయకులు పవన్ రాజు, రామరాజు, శ్రీనివాసరాజు, సుబ్బరాజు,నరసింహరాజు, సాయి, రాము, సత్యం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు తుక్కపురం గ్రామంలో సంగపాక యాదగిరి తండ్రి చంద్రయ్య ఉదయం మరణించాడు.వారి కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి సహాయంతో 5000 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల బలనరసింహ,సామా బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ చిక్కిరి రవి, కలవల నరేష్, నెమ్మని గోపాల్, మెడబోయిన యాదగిరి,కలవాల సత్యనారాయణ, కవిడే స్వామి, మల్లెల నరేష్,చెరుకు రాములు, చిక్కిరీ చంద్రయ్య, కలవాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ ప్రాణాంతకం చికిత్స లేదు




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03: కుక్క,పిల్లి,కోతి లాంటి జంతువులు కరిచినా చర్మంపై కోసుకొనేట్టు గోకినా వెంటనే వాక్సిన్ వేయించుకోండి.బాగా లోతుగా కరిస్తే రేబిస్ ఇమ్యూనోగ్లోబిన్ ట్రీట్మెంట్ తీసుకోవాలి.ఏమీ కాదులే అనుకోవద్దు.వ్యాధి లక్షణాలు వచ్చే వరకు వేచి చూడొద్దు.ఒక్క సారి లక్షణాలు కనిపిస్తే మరణం ఖాయం..అదీ అతి భయంకరమయిన చావు.కరిచిన వెంటనే వాక్సిన్ ఒక్కటే మార్గం అన్ని వాక్సిన్ లు ఒక్కటి కాదు. రేబిస్ వాక్సిన్ నిజమయిన వాక్సిన్.

# ఏరియా ఆసుపత్రిలో నూతన వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన ఎంపీ చామల



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు03: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఏరియా ఆసుపత్రిలో నూతన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడి పూజలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామం బుధవారం రోజున తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ గ్రామంలోని వినాయకుడి పూజలో పాల్గొన్నారు. అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్ర నియోజకవర్గ ప్రజలు మంచి వర్షాలు పడి పచ్చని పైర్లతో కలకలలాడలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరితోపాటు వినాయక భక్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన వరిగంటి ఈశ్వరయ్య మరియు పల్లెపాటి రవిల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ తనవంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి పాల్గొన్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. మండల, జిల్లానాయకులు,అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నతల్లిలాంటీ పార్టీపై కవిత వ్యాఖ్యాలు అభ్యంతరకరం!


● వారి సస్పెండ్ను స్వాగతిస్తున్నాం.: మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:ఎంపీగా, ఎమ్మెల్సీగా పదవిని కట్టబెట్టిన కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీపై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యాలు తీవ్ర అభ్యంతరకరమని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు తోటకూరి అనురాధ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు.బుధవా మండలంలోని చొల్లేరు గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 24 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీలో ఉండి అధికారాలు అనుభవించి, పార్టీకే ద్రోహం తలపెట్టిన కవిత క్షమించారని తప్పు చేసిందన్నారు.కేసీఆర్ పరువు తీసేంత సహాసం చేయడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కవిత బీఆర్ఎస్ పార్టీలో లేకున్నా పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని అన్నారు.గత మూడు నెలలుగా కవిత తన వ్యాఖ్యలతో పార్టీ కలిగించిందని ఆరోపించారు. పేగుబంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే ముఖ్యమంటూ కేసీఆర్ మరోసారి నిరూపించారని తెలిపారు.పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఎంతటీ వారైనా బహిష్కరణకు గురికాకతప్పదని నిరూపితమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీ అధినేత కేసీఆర్ కి రక్తసంబంధీకులైనా,పార్టీ నాయకులైనా ఒక్కటేనని తెలిపారు.కేసీఆర్ కూతురని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలనీ రాష్ట్ర ప్రజలు కవితను స్వాగతించారని అన్నారు. కేసీఆర్ లేకుండా,బీఆర్ఎస్ పార్టీ లేకుండా,కవిత ఎవరో ఎవ్వరికి తెలియదన్నారు.కవితపై సస్పెండ్ నిర్ణయం తీసుకున్నరనీ కేసీఆర్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా మండల నాయకులు తోటకూరి స్రవంతి, కొక్కలకొండ పూజిత,వద్దిగళ్ల పద్మ,రేణుక,చిన్నం చైతన్య, తోటకూ వెంకటమ్మ,ఫరీదాబేగం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పేరిట పరాయి పాలన

**గత 20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసింది సాధించింది శూన్యం. ఉచిత బస్సు పేరున ఆడవాళ్ల ఉసురు పోసుకునీ, రైతులకు 500 రూ బోనస్ వాగ్దానం చేసి ,నేడు రైతు అనే వాడినీ పట్టించుకునే ప్రతినిధులు కరువైన ప్రజా ప్రభుత్వం: మోత్కుర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మున్సిపాలిటీలోని మోత్కూర్ రైతు సహకార సంఘం ముందర వందల మంది రైతులు ఒక్క యూరియా బస్తా కోసం చెప్పులు పెట్టి వేచి చూసే సంఘటనే మళ్ళీ పరాయి పాలన వచ్చిందనటానికి ప్రత్యక్ష సాక్ష్యం . గత సంవత్సరం కాలంగా గ్యారంటీలు తీసుకోకుండా అప్పులు ఇచ్చి మళ్ళీ వసూళ్ళు చేసే దిక్కులేదు. గత సంవత్సరం కాలంగా ఎరువులు విత్తనాలు సహకార సంఘంలో అందించే పరిస్థితి లేదు . గత 20 సంవత్సరాలుగా ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ లాభాల బాట పట్టించిన సహకార సంఘాన్ని ఒక్క సంవత్సరంలో దివాళ తీయించిన పుణ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది. పర్మిషన్లు తెచ్చిపెట్టి ఓపెనింగ్ ఆర్డర్ కాపీ ఉన్నా పెట్రోల్ పంపు ఓపెన్ చేసి దిక్కేలేదు. కోవిడ్ కాలంలో చేసినంత ధాన్యం కూడా రైతుల దగ్గర గత సీజన్లో సేకరణ చేయకపోవటం సిగ్గుచేటుతో పాటు రైతుల పట్ల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడినంత సులువు కాదు ప్రజా పాలన అందించటం. అప్పుడైన ఇప్పుడైనా ఎప్పటికైనా కేసీఆర్ పాలననే రైతు సంక్షేమ ప్రజాపాలన అని రుజువు అయింది. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మాని రైతులను గౌరవించి వారికి వెంటనే యూరియా తెప్పించి, సంఘానికి ఒక కోటి రూపాయలు గ్రాంటుగా ప్రభుత్వం నుండి ఇప్పించి, నేను రైతును అనీ చెప్పుకొని తిరిగే స్థానిక ఎమ్మెల్యే పరిపాలన మీద దృష్టి పెట్టి సహకార సంఘాన్ని రైతుల గౌరవాన్ని పునరుద్ధరణకు డిమాండ్ చేస్తున్నాను అని మోత్కుర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి అన్నారు.

# శరీర అవయవ దానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు... డాక్టర్ బి. వీరన్న..**




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: బుధవారం రక్తదాన పక్షోత్సవాలలో భాగంగా రక్త, నేత్ర, అవయవ, పార్థివ దేహాల దానం పై మానుకోటలోని హౌసింగ్ బోర్డు కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరన్న ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవయవదానం, భావి వైద్యుల పరీక్షల కోసం పార్థివ దేహాలను మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపును ఇస్తూ, ప్రస్తుత సమాజంలో విపత్కర పరిస్థితుల్లో అనేక అనారోగ్య సమస్యలు ఎదురు కుంటున్నారని తెలుపుతూ,అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం లక్షలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.డయాబెటిస్ బారిన పడి డయాలసిస్ చేయించుకుంటున్న వారితో పాటు ప్రమాదానికి గురైన వారికి రక్తం ఎంతగానో అవసరం ఉందని తెలిపారు.ఆరోగ్యంగా ఉన్న వారు మూడు నెలలకోక సారి రక్త దానం చేయవచ్చని చెప్పారు. అలాగే కంటి చూపు సమస్యలు ఎక్కువగా ఎదుర్కొనే వారికి మరణానంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికీ కంటి చూపు వస్తుందని తెలిపారు.వివిధ రకాల జబ్బులతో అవయవాలు సక్రమంగా పని చేయని వారికి అవయవాలు దానం చేయడం ద్వారా వారికి పునర్జన్మ లభిస్తుందన్నారు. మరణానంతరం కూడా సమాజానికి ఫార్థివదేహం మెడికల్ కళాశాలకు అందించడం వల్ల బావి వైద్యులైన మెడికల్ విద్యార్థులకు శవం ద్వారా వైద్య, విద్య,బోధన జరుగుతుందని వెల్లడించారు. మరణించిన తర్వాత కూడా సమాజానికి వారి మృతదేహాలు ద్వారా సేవ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. అనంతరం స్థానిక కాలనీకి చెందిన ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ కుమారుడు ఎడ్ల వెంకట సాయి వరుణ్ పుట్టినరోజు పురస్కరించుకుని శ్రీనివాస్ యాదవ్ తన మరణానంతరం తన పార్థివదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి అందించడానికి ముందుకు రాగా ఆయన సతీమణి శ్రీలత అవయవదానం చేస్తున్నట్లు ప్రకటించారు.ఆ దంపతుల నుంచి ఆయా దానాల అంగీకార పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్లు ఎడ్ల రమేష్,ఎడ్ల వేణుమాధవ్,చిట్యాల జనార్ధన్,కాలనీ వాసులు గార్లపాటి మహిపాల్ రెడ్డి, మొగిలి వీరారెడ్డి,వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బోధనబ్యాసన సామాగ్రి(టిఎల్ఎం)ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న







తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనబ్యాసన సామాగ్రి(టిఎల్ఎం)మండల విద్యాధికారి గురువారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉత్తమ ప్రదర్శనను నిర్వహించినా ఆయా పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగినది.సులభతరంగా అవగాహన కల్పించిన వారికి అవార్డులు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తా ఉన్నది. పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ఉత్తమ బోధను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకత ఉట్టిపడే విధంగా సులభంగా విద్యాబోధన జరిగే విధంగా నిర్వహించేందుకుగాను (టిఎల్ఎం)కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహించి ఒక పండుగ వాతావరణంలో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది.ప్రధానోపాధ్యాయులు భార్గవి, జోగయ్య,గిరిధర్,అర్షవర్ధన్ రెడ్డి, చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాశ మోసానికి దారితీస్తుంది: అదనపు ఎస్పీ మహేందర్




తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 03: అత్యాశ కు పోయి ఆన్ లైన్ మోసాల బారిన పడవద్దని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్ అన్నారు . బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా భద్రత,సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చరవాణి లో గుర్తు తెలియని లింకులు ఓపెన్ చేయడం సరికాదన్నారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై షీ టీం ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. అంతేకాకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారి కోసం షీ టీం కు సంబంధించిన ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. ఇటీవల కొంతమంది మహిళలను వేధిస్తున్న వారిని షీ టీం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కటకటాలకు పంపారని గుర్తు చేశారు. ఆకతాయిలను ఆట కట్టిస్తుందని అన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కొని జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే యువత డ్రగ్స్, సిగరెట్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్రబోస్,షీటీం ఏఎస్ఐ వెంకటయ్య,ప్రమీల,డ్రగ్స్ నిర్మూలన అధికారి సతీష్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు తదితరులు ఉన్నారు.

# దత్తాయపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి కవిత ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.గతంలో మృతురాలి భర్త శివరాత్రి కనకయ్య గుండె పోటుతో మృతి చెందగా వీరి ముగ్గురు ఆడ పిల్లలు అనాథలయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యంను బుదవారం నాడు మృతిరాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,దేవరుప్పల బాలయ్య,కొడారి పరమేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు, గొప్ప కొండల్ రెడ్డి,ధ్యాన బోయిన నరేష్,దొనకొండ రాజు,ఆకుల బాలక్రిష్ణ,పల్లపు రుక్మయ్య, మైసయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సి.ఎన్.రెడ్డి

తొలి అక్షరం:వలిగొండ, సెప్టెంబర్, 3: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలోని బట్టు ఎల్లమ్మ మాదారు మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు %జ చీ% రెడ్డి మాజీ ఎంపీపీ చిట్టిడ్డి జనార్దన్ రెడ్డి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాసు బండారి నరసింహారెడ్డి జీనుకాల దానయ్య చిట్టేడి దామోదర్ రెడ్డి పోలేపాక చేమేయ్య పోలపాక చంద్రయ్య చిలకమర్రి కనక చారి బండి రవికుమార్ ఆవుల బిక్షపతి ఆవుల స్వామి ఆవుల సత్యనారాయణ ఓరుగంటి రామచంద్ర ఆవుల అంజయ్య జినుకల వెంకటేశం మరి నాగరాజు ఎలిమినేటి వెంకటేశం వేముల చిన్నట్టయ్య భోగారం యాదయ్య బోగారం లక్ష్మయ్య బోగారం రాందాస్ జినుకుల మహేష్ పాక నవీను కృష్ణ యాదవ్ పాల్గొన్నారు



# కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

● బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కచ్చిగాళ్ల మధు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:** బి ఆర్ ఎస్ పార్టీకి నష్టం కలిగించే ఎవ్వరివైన ఉపేక్షించేబోమని చూపిస్తూ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేసిన కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కచ్చిగాళ్ల మధు స్వాగతించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అంటే నాలుగు కోట్ల ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనుకుల సైన్యం అన్నారు.కుటుంబ సభ్యులు తప్పు చేస్తే కూడా సహించబొమని కెసిఆర్ ఇంతకముందే చెప్పారు. ఇప్పుడూ కన్నాకూతురినే సస్పెండ్ చెయ్యడం ఆ మాటకు నిదర్శనం అని పేర్కొన్నారు. పార్టికంటే ఎక్కువ పెద్దవారు కాదని ఈ నిర్ణయంతో స్పష్టమయింది అని తెలిపారు. తెలంగాణకోసం ప్రాణత్యాగనికి సిద్దపడ్డ కెసిఆర్ పార్టీ కోసం కన్నబిడ్డను కూడా వదిలిపెట్టని గొప్ప నాయకుడు అని మధు అభివర్ణించాడు. కార్యాకర్తల భవిష్యత్తు ముఖ్యమని పార్టీకి హాని కలిగిందే వారిని ఉపేక్షించబొమని సంకేతం ఇచ్చిన మాజీ సీఎం కెసిఆర్ నీ అభినందిస్తున్నామనీ బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కో కన్వీనర్ మధు అన్నారు.

# చుక్క రామయ్య గణిత పురస్కార్ అవార్డు అందుకున్న రాజ్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబరు 03:** హైదరాబాద్ లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో గల శ్రీనివాస రామానుజన్ హై స్కూల్ డైరెక్టర్ మరియు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పాండాల రాజ్ కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో గణిత విభాగంలో 100% ఉత్తీర్ణతను అందించినందుకు "చుక్క రామయ్య గణిత పురస్కార్" అవార్డును లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు గణితంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం తోటి ఉపాధ్యాయులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు కామిశెట్టి వెంకటేశం రాణి గుప్త దంపతుల చేత అన్న ప్రసాద వితరణ జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ సందగల విజయ సతీష్ గౌడ్ మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్త కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త సోమారపు సత్యనారాయణ గుప్తా తడకమల్ల శ్రీనివాస్ గుప్తా దాచుపల్లి ప్రకాష్ గుప్తా శ్రీనివాస్ నాంపల్లి రమేష్ గుప్త మాజీ కౌన్సిలర్ బోడిగే అరుణ బాలకృష్ణ ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్ గౌడ్ చెరుకు లింగస్వామి గౌడ్ అన్నమని గోవింద్ కాసుల వెంకటేశం కోసనం రామ్ రెడ్డి వరకాల రవి వీసంచంద్రారెడ్డి రాఘవేంద్ర గుప్త ఉడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రకాష్ ఎలక్ట్రికల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3:** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సి ఆర్ ఐ పంప్స్ ప్రకాష్ ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యములో మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, అల్లిగూడెం గ్రామంలో వినాయకచవితి మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నాళ్ల మహేశ్వరి,వీరన్న పాల్గొన్నారు. సుమారు 400 నుండి 500 మంది భక్తులు హాజరయ్యి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వారు మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని మనందరి విఘ్నాలు తొలగించి శుభాలు కలిగించాలని ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉండటమే గాక మార్మూల ప్రాంతంలో యువకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం దగ్గరికి సిఆర్ఐ పంప్స్ ప్రకాష్ ఎలక్ట్రికల్స్ యాజమాన్య బృందం నాళ్ల మహేశ్వరి,వీరన్న హాజరై అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ఆ గణనాథుడు ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో మెకానిక్ శ్రీకాంత్,మధు,సుధాకర్ మరియు ,రాణి పురుషోత్తం రవి,నాగరాజు,భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో బిజెపికి పెరిగిన బలం

● కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుంచి భారీగా చేరికలు

● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రానా ప్రతాపరెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, బొల్లికొండ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుంచి ప్రజలు భారీగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) లో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రావ్, పవన్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు, పెద్దలు బిజెపిలో చేరారు. పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీల పట్ల ప్రజలు విసుగు చెందారని, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులయ్యారని తెలిపారు. అందుకే రానున్న రోజుల్లో బిజెపి మాత్రమే సరైన ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్నారని, పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్న రెండు పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నెక్కొండ మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, కాసుల రంజిత్, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శి కొయ్యడ అనిల్, మల్లం పద్మ, మల్లేష్, సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య, తాళ్లూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సింగారపు సురేష్, అంబాల రాంగోపాల్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు లావుడియా శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జమ్ముల సుధాకర్, ఉల్లంగుల రాజు, కందుకూరి వెంకన్న, బొడ్డు యాదగిరి, లావుడియా లక్పతి, బానోత్ వెంకన్న, నరేష్, గూగుల్ సాగర్, దేవేందర్, నాగరాజు, రాకేష్, బొమ్మనపల్లి జయప్రకాష్, వి అనిల్, ఇతర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందమూరి నగర్ కాలనీలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నెక్కొండ ఎస్సై మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నందమూరి నగర్ కాలనీ న్యూ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ కాలనీ పెద్దలు ఈదునూరి యాకయ్య కందిక వెంకన్న జన్ను రవి దంతాల శ్యామ్ ఈదునూరి నవీన్ ఆకులపల్లి నరేష్ మోతే విక్కి ఈదునూరి సురేష్ కొంగర దినేష్ ఈదునూరి జ్యోతిష్ ఏర్పుగుండ రాజేష్ ఈదునూరి బన్నీ ఈదునూరి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెకొతపెల్లి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

● మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాత మొర్రిగాడుదుల శ్రీనివాస్ సుకన్య దంపతులు



**పెద్దవంగర సెప్టెంబర్ 3(తొలి అక్షరం):** మండలంలోని వడ్డెకొతపెల్లి గ్రామంలో తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్ది వినాయక నవరాత్రులు పూజ 8వ రోజు కార్యక్రమం లో భాగముగా గ్రామం లొ ప్రజలు సుబిక్షముగా ఉండాలని పాడిపంటలతో ఆరోగ్యం గా ఉండాలని అయొక్క మొట్టమొదటి దేవుడు సిద్ది వినాయకుడికి పూజలు చేయడం జరిగింది అనంతరం మహా అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్. మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ సుదీర్. పాకనాటి సునీల్ రెడ్డి. లయన్స్ క్లబ్ అధ్యక్షులు తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి. ముత్తినేని శ్రీనివాస్. కేశబోయిన. సుభాష్ చంద్ర బోస్. బొల్లు ఉషయ్య. జనార్ధన్. కేశబోయిన యాకయ్య. హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి యాదవ్. విఘ్నేశ్వర యూత్ సభ్యులు కుమార్ స్వామి. బొల్లు ధనుంజయ్.సాయికుమార్.. బిముడు. ఉమేష్. స్వామి. బిమేష్. శ్రవణ్. మహేందర్. ప్రశాంత్. ప్రవీణ్. యశ్వంత్. అజయ్. సంతోష్. శతీష్.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**తొలి అక్షరం:వలిగొండ, సెప్టెంబర్, 3:** యాదాద్రి భువనగిరి జిల్లా వరిగొండ మండలం అరూరు గ్రామంలో బుట్టు ఎల్లమ్మ, ( మాదారి) మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, ఆవులసత్య నారాయణ వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు మైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, ఆవుల అంజయ్య, కసర బోయిన నరసింహ, మర్రి నాగరాజు, వెలిమినేటి వెంకటేశం,వేముల నరసింహ, భోగారం ఎల్లయ్య, బోగారం లక్ష్మయ్య వేముల చిన్న ఎట్టయ్య తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు,,

# కళ్యాణ లక్ష్మి షాద్, ముబారక్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కల్యాణ లక్ష్మి మరియుషాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్ మహ్మద్, ఆఫ్జల్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# స్కూల్ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 03:** దసరా సందర్భంగా స్కూల్ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ ప్రభుత్వం. దసరా నవరాత్రుల సందర్భంగా ఏకంగా 13 రోజుల పాటు సెలవులను ప్రకటించినట్లు అధికారికంగా వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న స్కూళ్లకు 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. వీటితో పాటు జూనియర్ కాలేజీలు, క్రిస్టియన్ మైనారిటీ స్కూళ్లకు కూడా వేర్వేరు తేదీల్లో సెలవులు ఇవ్వనున్నారు.

# 24వ వార్డు ఆశా కాలనీలో ఘనంగా గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు

### పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇంజమూరి గోపాల్





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** 24వ వార్డులోని ఆశా కాలనీలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద ప్రతిష్టించిన గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్ ను మండప నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్ పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు అన్నప్రసాద వితరణ కాలనీవాసులతోపాటు బాల గణేష్ యూత్ సభ్యులైన భరత్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రఘు, శ్రీశైలం, విశాల్, రాహుల్, వర్ధన్, కార్తీక్, సాత్విక్, నిఖిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 16,18వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హయంలోనే మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి**





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 16, 18వ వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. టి.యూ.ఎఫ్.డి.సి నిధుల ద్వారా ?2 కోట్లు 26 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే వీల్లపల్లి శంకర్ గారు శంకుస్థాపన చేశారు.అనంతరం కాలనీ పెద్దలు, నాయకులు కలిసి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ కూడా వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ కృషికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాత్ర ఎంతో ముఖ్యమైనది అని అభినందించారు.ఈ కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి తంగేడుపల్లి శంకర్ మసూద్ అలీ ఖాన్, కొంకల్ల చెన్నయ్య, జమాల్పూర్ చందులాల్, కత్తి చంద్రశేఖర్ అప్ప, మేకల వెంకటేష్ నారని వనజ, ఖదీర్, బచ్చలి నరేష్ జగన్, బచ్చలి రమేష్, శ్రీనివాస్, కటికి ఆనంద్, పాండురంగారెడ్డి, నవీన్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి శ్రీనివాస్, సురేందర్ గౌడ్,సాయి,శివ ముదిరాజ్ వెంకటయ్య,కొండారెడ్డి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్ట బిక్షపతి తండ్రి ఎల్లయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండల కార్యదర్శి ముదిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి, కిషన్ రెడ్డి, భూమాణి మధు కక్కుల సమ్మయ్య, కోరే బాబు,ఇంతల రవి, తోకల కిషన్ రెడ్డి,జన్ను నరసయ్య, జాటోత్ రవీందర్ జాటోద్,రాజేందర్ బావు సింగ్ పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో యువత ఉన్నత స్థాయికి ఎదగాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**మొగిలిగిద్ద గ్రామంలో రెయిన్ బో ఫోమ్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవం**

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్ బో ఫోమ్ వాషింగ్ సెంటర్ ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు ప్రారంభించి, ప్రోప్రేటర్ రాజేందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ గారు మాట్లాడుతూ వాషింగ్ సెంటర్ విజయంతంగా ముందుకు నడవాలని రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు వీరేశం గుప్తా, బచ్చలి నరసింహా, చందు నాయక్, జెట్ట కుమార్, మొగిలిగిద్ద, కందివనం, రంగంపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలంటూ

# అంబేద్కర్ విగ్రహానికి వినతి

**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 3:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలి అని అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుభాష్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి వారిని పోలీసు స్టేషన్ కి తరలించారు తదనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపిన కేసీఆర్ పై కుట్రలను యావత్ రాష్ట్రం జీర్ణించుకోలేకపోతున్నా...తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై సిబిఐ ఎంక్వైరీ వేయడం సిగ్గు చేటు...ఓటుకు నోటు కేసులో పట్టపగలు అడ్డంగా దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి కేసీఆర్ పై విచారణ అనేది పనికిమాలిన చర్య...అమలు కానీ హామీలు, మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది...రేవంత్ రెడ్డి ఆంధ్రా మీడియాను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులపై విషం చిమ్మిస్తున్నాడు..ఆరు గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేకే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది...రేవంత్ రెడ్డి, మోడీతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కేసీఆర్ ని ఇబ్బందులకు గురి చేస్తోంది...కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్...ఎన్నికల కోసమే కమిషన్ల పేరిట బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వేదిస్తోంది...కేసీఆర్ పేరుతోనే కాంగ్రెస్ పార్టీ ఇంకా కాలయాపన చేస్తోంది...కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు గోసలు పడుతున్నారు. .ఇందిరమ్మ రాజ్యంలో రైతన్నలు తల్లడిల్లిపోతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బిఆర్ఎస్ పార్టీ ధీటుగా ఎదుర్కుంటోంది...రాష్ట్రంలో కాంగ్రెస్ పోలీసుల రాజ్యం నడుస్తోంది...కాంగ్రెస్ నాయకులే రేవంత్ రెడ్డినీ సీఎం పదవి నుండి తప్పించాలని కోరుతున్నారు...ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా రాష్ట్రంలో లేదు... కాంగ్రెస్ ఏజెంట్లా వ్యవహరించే అధికారులకు ఊసలు లెక్కపెట్టేలా చేస్తాం.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు దోమల సతీష్ ఎండి ఆమీర్ మాజీ సర్పంచులు కోళ్ల స్వామి బందెల యాదయ్య జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్ కే చాంద్ మందడి సాగర్ రెడ్డి పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న మెట్టు శ్రీనివాస్ రెడ్డి జంగిలి నరసింహ మిర్యాల మల్లేశం లవణం రాము బొడ్డు అల్లయ్య ఆవుల నరేందర్ జెట్టి శివప్రసాద్ చిట్టెడు సుధాకర్ రెడ్డి ముక్కామల నరేందర్ రామిని లక్ష్మణ్ ఎండి ఆజాద్ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి చిన్నపాక రమేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు పున్న వెంకటేశం ధరణి భాస్కర్ గర్దాస్ విక్రమ్ మామిళ్ల అశోక్ గంగుల రాఘవరెడ్డి బొల్లం సతీష్ బుర్ర శ్రీశైలం గుండు రమేష్ గుండాల రాంబాబు పులిగిల్ల పరమేష్ నాయకులు రాస వెంకటేశ్వర్లు ఎడ్ల రామచంద్రారెడ్డి కేస వీరస్వామి భైరబోయిన మోటి రవీందర్ కన్నెబోయిన వెంకటేశం బొడ్డుపల్లి రాజు నక్క నరేందర్ నల్ల సైదులు కదారి శివ ముక్కామల భూపాల్ జంగయ్య మేడబోయిన మహేష్ గర్దాస్ కరుణాకర్ బాసాని రాజు కల్లూరి నరేష్ ఎడ్ల సురేష్ గుండాల మల్లేశం వంగల సంపత్ వంగాల బాబు గట్టు శేఖర్ వంగాల సాయి కుక్కు సాయి కోసని అంజయ్య గట్టు రాములు మేకల రాములు తదితరులు పాల్గొనడం జరిగింది


# ఈ పాపం ఎవరిది?


**డబ్బు కోసం తల్లి చెల్లి డెత్ సర్టిఫికెట్ ఇచ్చినది ఎవరు?**


**డబ్బు కోసం అక్రమ రిజిస్ట్రేషన్ చేసినది ఎవరు?**


**రామన్నపేట మండలంలోని గ్రామాల్లో కారోబార్ పంచాయతీ సెక్రెటరీల అరాచకాలు!**


















**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 3:** రామన్నపేట మండల వ్యాప్తంగా కొంతమంది పంచాయతీ సెక్రటరీలు కారోబార్లతో రాయబారం నడుపుతూ గ్రామాల్లో ఒకరి ఇంటి స్థలాన్ని మరొకరికి సుమారు పదివేల నుంచి లక్ష రూపాయల వరకు లంచాలు తీసుకుంటూ ఒకరి పేరు నుంచి మరోకరికి మార్చుతూ ఉన్నారు ఇందులో భాగస్వాములు గ్రామంలో కారోబార్ పంచాయతీ సెక్రటరీ 50% వాటా కాగా మండలంలో రిస్టార్ ఆఫీసు నందు 25% వాటా ఎంపీడీవో ఆఫీసు నందు 25% వాటాగా అక్రమ రిజిస్ట్రేషన్ పేర్లతో సామాన్యులను బెంబేలు ఎత్తిస్తున్నారుకంప్యూటర్ ఆపరేటర్ నుంచి పై స్థాయి అధికారి వరకు వాస్తవానికి గజానికి భూమి వెలివేషన్ బట్టి గవర్నమెంట్ ట్యాక్స్ ప్రభుత్వానికి కట్టాలి కానీ కంప్యూటర్ ఆపరేటర్ 500 డిమాండ్ చేస్తుంటే అధికారి ఎంత డిమాండ్ చేయాలి కారోబార్ ఎంత డిమాండ్ చేయాలి స్పెషల్ అధికారి ఎంత డిమాండ్ చేయాలి వీళ్ళను పర్యావేక్షించే అధికారే అక్రమ డబ్బులకు కాయ్ రాజా కాయ్ వసూల్ రాజా వసూల్ అన్నట్లుగా ఉంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మంచి పేరు వస్తుందా ఇలాంటి వారిని అధికారులు తక్షణమే గుర్తించి నిజ నిర్ధారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారి గుర్తించి వారిని తాత్కాలిక ఉద్యోగి అయితే తక్షణమే ఆ శాఖ నుంచి తొలగించాలి అధికారి అయితే న్యాయ విచారణ జరిపి వారి నుంచి డబ్బులు సేకరించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు కొంతమంది పంచాయతీ సెక్రెటరీ నిజాయితీగా పనిచేస్తుండగా కొంతమంది మాత్రం 20 సంవత్సరాల క్రితం సర్పంచుల యొక్క లెటర్ ప్యాడ్స్ తీసుకొని వారు ఇచ్చినట్లుగా అక్రమ ధ్రువీకరణ నీకింత నాకింత అన్నట్లుగా గ్రామాల్లో కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని చెరువులకు గుంటలకు గుట్టలకు కనపడ్డ కాలి స్థలానికి అక్రమ రిజిస్ట్రేషన్ చేసి లక్షలు కొల్లగొట్టారనిఅని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు మునిపంపుల గ్రామంలో జరిగిన వాస్తవ కథనం ప్రకారం రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో కల్లూరి అండాలు వయసు 70 సంవత్సరాలు కుమారుడైన కల్లూరు వెంకటేశం 35 సంవత్సరాలు ప్రస్తుతం చిట్యాల గ్రామంలో నివాసం ఉంటున్నాడు వారి తల్లి ఇంటి జాగా 250 గజాల స్థలాన్ని ఇస్కిల్ల గ్రామానికి చెందిన జామండ్ల అనంతరెడ్డి వయసు 50 సంవత్సరాలు తోటకూరి సంధ్య వయసు 30 సంవత్సరాలు చిట్యాల గ్రామ నివాసి లతో చేతులు కలిపి మునిపంపుల గ్రామపంచాయతీ నుంచి కల్లూరి అందాలు ఆమె కుమార్తె అయిన కల్లూరి అరుణ మరణించినట్లుగా స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా ధ్రువీకరణ పత్రం తీసుకొని రామన్నపేట రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు అట్టి ఇంటి స్థలాన్ని తోటకూరి సంధ్య కి 2024 సంవత్సరంలో ఇస్కిల్ల గ్రామానికి చెందిన జామండ్ల అనంతరెడ్డి రామన్నపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్ సాక్షుల సందకంతో అట్టి స్థలాన్ని తోటకూరి సంధ్యకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది డబ్బు కోసం ఇక్కడ గ్రామపంచాయతీ కారోబార్ గ్రామపంచాయతీ సెక్రటరీ బ్రతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా ధ్రువీకరణ పత్రం ఇవ్వడం డబ్బు కోసం తల్లి చెల్లిని చనిపోయినట్లుగా కల్లూరి వెంకటేశం ధ్రువీకరణ పత్రాలు పొందడం డబ్బుకోసం జామండ్ల అనంతరెడ్డి రిజిస్ట్రేషన్ ఆఫీసులో పనిచేసే లక్ష్మణ్ రామన్నపేట రిజిస్టర్ ఎలాంటి ఫ్యామిలీ సర్టిఫికెట్ చేయకుండా రిజిస్ట్రేషన్ చేయడం చాలా గొప్ప విషయం నేడు సమాజం ఎటువైపు వెళుతున్నది ఒక్కసారి ఆలోచించుకోవాలి కన్నతల్లి లేనిది మనం ఏ రకంగా వచ్చినాము బ్రతికున్న తల్లికి కంచం అన్నం పెట్టని వాడు నాలుగు లక్షల డబ్బుల కోసం చనిపోయినట్లు ధృవీకరణ పత్రం ఇచ్చిన అధికారి తీసుకున్న కుమారుడు సహకారం చేసిన వారు ఎలాంటి విచారణ తెలుసుకోకుండా భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి ఈ సమాజంలో చాలా ఉన్నతమైన వ్యక్తులు ఇలాంటి వారు ఉన్నంతవరకు ఈ సమాజం ముందుకు పోతుంది అందుకోసమే ప్రస్తుత కాలంలో ఐదు సంవత్సరాల సంధి వయస్సుతో సంబంధం లేకుండా ఎంత డబ్బు ఉన్నా ఎంతమంది బందు బలగాలమున్న ఎంత బంగారం ఉన్నా హార్ట్ ఎటాక్ తో పిట్టలు రాలుతున్నట్లు రాలుతున్నారు ఛీ ఇదా మన దౌర్భాగ్యమైన పరిస్థితి అధికారులు నేటికైనా కళ్ళు తెరిచి న్యాయ విచారణ జరిపి నిజమైన దోషులను గుర్తించి బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా ధ్రువీకరణ పత్రానికి సహకరి ంచిన ప్రతి ఒక్కరికి చట్టం ముందు నిలబెట్టాలని తెలిపినారు కొసమెరుపు ఏమనగా కర్మ అనేది వారి నుంచి వారికే వస్తుంది అన్నట్లుగా తోటకూరి సంధ్య వాస్తవానికి పెండ్లి కాలేదు డబ్బులకు కక్కుర్తి పడిన వివిధ రకాల అధికారులు వివిధ రకాల రిజిస్టర్ సర్టిఫికెట్స్ లో తండ్రికి బదులు భర్త పేరుగా రావడం ఆమె వివిధ రకాల బ్యాంకులకు వెళ్లి పది లక్షల లోనుకు అప్లై చేసుకోగా ఆమె యొక్క తండ్రి పేరు భర్త పేరుగా వచ్చింది అని తిరిగి మునిపంపుల గ్రామపంచాయతీకి వెళ్లగా విషయం బయటకు వచ్చిందిమునిపంపుల గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశం వివరణ. నా సంతకం ఎవరో ఫోర్జరీ చేసి మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చారు అని నా బాధ్యతగా రామన్నపేట పోలీస్ స్టేషన్ లో అలాంటి పత్రం ఇచ్చిన వారిపై న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ ఆఫీసులో స్థానిక ఎంపీడీవో ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపినారు

# అమ్మ పలుకు జగదంబ పలుకు అన్నట్టు ఉంది కవిత పలుకులు

**తెలంగాణ సెంటిమెంట్‌తో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది గత ప్రభుత్వం**

**కాళేశ్వరం కమిషన్ పై సొంత బిడ్డనే చెబుతుంది అవినీతి జరిగిందని**

**ఇక్కడున్న బిఆర్ఎస్ నాయకులు సిగ్గు విడిచి ధర్నాలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేయడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్న**

**పది సంవత్సరాలు అవినీతి జరిగింది మీ వల్ల కాదా అభివృద్ధి జరుగుతుంటే చూసి ఓర్వలేని మీరా మాకు చెప్పేది: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫైర్.**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ మీద రెండుసార్లు అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. కాళేశ్వరం కులేశ్వరంగా మారిందని, అన్నారం, మేడిగడ్డ ఆగమయ్యాయని, గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును దోచుకొని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. కాళేశ్వరం పై అవినీతి జరిగిందని అంబ పలుకు జగదంబ పలుకు అన్న చందంగా సొంత బిడ్డనే చెప్తుంటే కొందరు బిఆర్ఎస్ నాయకులు మేము సత్యహరిచంద్రులం అన్నట్టు నటించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి పారదర్శకంగా నిబద్ధత కలిగిన పిసి గోస్ కమిటీని ఏర్పాటు చేసి 17 నెలలకు పైగా సమయం తీసుకొని ముందుకు వెళుతుంటే షాద్ నగర్ నియోజకవర్గంలో కొందరు పనికిమాలిన సన్నాసులు, వెదవలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించిన శాసనసభ్యుల ఆస్తుల వివరాలను తీస్తే గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఆస్తుల వివరాలను చూడండని, నియోజక వర్గంలో సైతం ఎంత అవినీతి జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మీ రాజకీయ చరిత్ర నియోజకవర్గ ప్రజలందరికీ తెలసని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు బి ఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, సీనియర్ నాయకులు రఘు, కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

# ఎన్జీవోస్ కాలనీలో మహా అన్నధాన వితరణ

**23వ వార్డ్ ఎన్జీవోస్ కాలనీ పెద్దలు, యువకులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన వితరణ....**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3:** మహబూబాద్ జిల్లా కేంద్రం ఎన్జీవోస్ కాలనీ 23 వ వార్డులో ముఖ్య అతిధి గా విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మునిసిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు దంపతులు.ఈ కార్యక్రమంలో పాలుగొన్న పోలిశెట్టి సంపత్, తక్కెళ్ల పెళ్లి శ్రీనివాస్, అశోక్ తిప్ప, రవి డైడా,మధు,మామిడాల సత్యనారాయణ,యశ్వంత్, వెంగళ్,కుమ్మరి కుంట్ల సత్యనారాయణ,రాజశేఖర్, సోమ శేఖర్, చందర్, తిరుమల్, చెక్రి, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బూర్జువా, భూస్వామ్య వాదులను ఓడించాలి

**● విప్లవ, ప్రజాస్వామిక,అభ్యుదయ శక్తులను గెలిపించాలి... ● సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు....**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలు కేంద్రాలుగా సాగే ఈఎన్నికల్లో యధావిధిగా భూస్వామ్య, పెత్తందారీ శక్తులు మళ్ళీ అధికారాన్ని చేపట్టటాగానికి సర్వశక్తులను ఒడ్డటానికి సిద్దమవుతున్నాయి.అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరెఎస్, బీజేపి పార్టీలు తమ అభ్యర్థుల గెలుపుకోసం ధనం, మద్యం,మాంసంతో ప్రజలను లోబరుచుకొనేందుకు మళ్లీ ముందుకొస్తున్నాయి.ఈ పార్టీలేవీ ప్రజాసమస్యలకు పరిష్కారం చూపక పోగా మరింత సంక్షోభంలోకి నెట్టేవే.పాలక వర్గ పార్టీలకు భిన్నంగా దున్నేవానికే భూమి కోసం గత ఐదారు దశాబ్దాలుగా కమ్యూనిస్టు విప్లవ సంస్థలు గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో దాదాపు12లక్షల ఎకరాల పోడు భూములను ప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర వుంది.ఆక్రమంలోనే సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆరు సార్లు ఎమ్మెల్యే స్థానాన్ని, అనేక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకొని ప్రజానుకూలంగా,పేదల హక్కుల పరిరక్షణ నిరంతరం పోరాడింది.రాష్ట్రంలో జరగబోతున్న ఈ స్థానిక ఎన్నికల్లో విప్లవ ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించింది.ఈప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జేవీ చలపతిరావు,సాదినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,కే గోవర్ధన్,గౌని ఐలయ్య, మండల వెంకన్నలతో పాటు జిల్లా నాయకులు హెచ్ లింగ్యా,గుజ్జ దేవేందర్ పాల్గొన్నారు.

# ఇంటెన్సీఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 3:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి పరిధిలోని ఉపకేంద్రం పడమటి గూడెంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ సూపర్వైజర్ చలపతిరావు మాట్లాడుతూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశానుసారము, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత గారి పర్యవేక్షణలో ఈ క్షయ వ్యాధిని సమాజం నుండి లేకుండా చేయడమే లక్ష్యముగా అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను ఆశాలు చేసిన సర్వే ప్రకారంగా వైద్య బృందం గ్రామానికి వచ్చి 102 వెహికల్‌లో GGH మహబూబాబాద్ హాస్పిటల్ కి తీసుకెళ్లి X.ray 12 మందికి పరీక్ష మరియు 5 మందికి తెమడ పరీక్ష చేసి వెంటనే వ్యాధి నిర్ధారణ గావించి మందులు పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. ఈ క్యాంపులో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ సందీప్, హెల్త్ సూపర్వైజర్ బీమా నాయక్ , సిస్టర్ శారద ఆశాలు ఉమా రమా యాక లక్ష్మి పాల్గొన్నారు

# అందమైన, వినూత్నమైన వినాయక మండపాలకు అభినందన పురస్కారాలు

**సంస్కార భారతి వారిచే. షాద్ నగర్ లోని ఐదు మండపాలకు ఘనంగా సన్మానం**





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** వినాయక చవితిని పండుగ ను పురస్కరించుకునిసంస్కార భారతి. జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ షాద్ నగర్ విభాగ్ మరియు తెలుగు రుచులు షాద్ నగర్ వారి సహకారంతో నిన్న రాత్రి షాద్ నగర్ లో అందంగాఅత్యంత ఆకర్షణీయంగా, వినూత్నరీతిలో మండపాలను ఏర్పాటుచేసి భక్తి శ్రద్ధలతో పూజస్తున్న ఐదు మంటపాలను ఎంపిక చేసి మంటపాల నిర్వాహకులను ఘనంగా జ్ఞాపిక,షాలువా,సర్టిఫికెట్ లతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ టీ. వీ. రంగయ్య మాట్లాడుతూ సంస్కారభారతి జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ,ఇది జాతీయ స్థాయిలో మన సంస్కృతిని సాంప్రదాయ కళలను ప్రో త్సహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఉగాది ఉత్సవాలు శ్రీ కృష్ణాష్టమి, గురుపూజోత్సవం సంక్రాంతి ముగ్గుల పోటీలు కళా సేవకులకు అవార్డుల ప్రధానం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈ సంవత్సరం మన సంస్కృతి లో ముఖ్య మైన మరియు మొదటి పండుగ పిల్లలు యువత పెద్దలు అందరూ ఎంతో సంతోషం తో ఆనందంగా జరుపుకునే. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని షాద్ నగర్లో అనేక మంటపాలు ఎంతో ఆకర్షణీ యంగా,రంగురంగుల విద్యుత్ దీపాలతో రకరకాల సెట్టింగలతో వివిధ రకాల సామాజిక అంశాలు స్ఫురింపచేలా సృజనాత్మకంగా ఒక మండపాన్ని మించి మరొక మండపం తయారు చేసి మన సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పూజలు నిర్వహిస్తున్నారని వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అందమైన మంటపాలకు అభినందన పురస్కారాలు పేరుతో షాద్ నగర్ పరిధిలోని మా సభ్యుల దృష్టిలో ఉన్న అందంగా,ఆకర్షణీయంగా వినూత్నంగా ఉన్న ఐదు మంటపాలు 1.వివేకానంద సేవాసమితి పద్మావతి కాలనీ, 2.దోస్తానీ గణేష్ మండలి విజయనగరం కాలనీ 3.వినాయక మండలి గంజ్ 4.టీమ్.ఎస్ వి. ఎస్. క్రిస్టియన్ కాలని. 5.బాల గణేష్ మండలి పటేల్ రోడ్ నందు గల ఐదు మంటపాలను ఎంపికచేసి పురస్కారాలు అందించి సత్కరించడం జరిగింది అన్నారు. సంస్కార భారతి గౌరవ సలహాదారులు మరియు సామాజిక సేవకులు శ్రీ బెజగం రమేష్ మాట్లాడుతూ ఈసారి షాద్ నగర్ లో చక్కగా మంటపాలను నిర్వహిస్తున్న వారిలో చాలా మంది యువత ఉన్నారని వారిని ప్రోత్సాహిస్తే వారు ముందు ముందు మన పండుగలకు సంస్కృతికి వారధులుగా. నిలుస్తారని అందుకే ఎక్కువగా యువతను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సత్కారాన్ని అందించినందుకు. మండపాల నిర్వాహకులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు.కార్యక్రమంలో సంస్కార భారతి.రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ.కె.రంగనాథం , ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రవీందర్ శివ ఉపాధ్యక్షులు శ్రీ వడ్లరమేష్ గౌరవ సలహాదారు మరియు నవోదయ సేవాశ్రమం నిర్వాహకులుశ్రీ జి. రంగారెడ్డిసరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరేశం సంస్కారభారతి మాతృశక్తి కన్వీనర్ స్వాతిరెడ్డి ప్రిన్సిపాల్, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ శ్రీ నాగిళ్ల కిషోర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అవార్డుల కార్యక్రమము విజయవంతం కావడానికి సహకరించిన శ్రీ బెజగం రమేష్ తెలుగు రుచులు శ్రీ రవీందర్ శివకు మంటపాల నిర్వాహకులకు సంస్థ గౌరవ అధ్యక్షులు శ్రీ కె. రంగనాథం అభినంద నలు తెలియజేశారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 03:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి లో ఫీడర్ మరమ్మతుల దృష్ట గురువారం అనగా నేడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని హసన్ పర్తి ఏఈ శిరీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినియోగ దారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గాంధీ నగర్ కాలనీ వినాయక మండపం ఆవరణంలో సాంస్కృతిక ప్రత్యేక హరినామ సంకీర్తనలు

**శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ షాద్ నగర్ వారిచే ప్రత్యేక హరినామ సంకీర్తన భజన కార్యక్రమాలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 03:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చైతన్య యూత్ గాంధీ నగర్ కాలనీ వినాయక మండపంలో ఏడవ రోజు శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ షాద్ నగర్ వారిచే ప్రత్యేక హరినామ సంకీర్తన చేయడం జరిగినది.సంకీర్తనల పాటలకు ప్రేక్షక భక్తులు కళాజ్యోతి సభ్యుల గానానికి ముగ్ధులై లేచి అడుగులు వేస్తూ జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ మైమరచి పోయారు కనుమరుగు అయిపోతున్న ఈ యొక్క కార్యక్రమాలు షాద్ నగర్ కళాజ్యోతి వారు భజన కార్యక్రమాల తో పాటు పౌరాణిక నాటకాలు ప్రదర్శన చేస్తూ షాద్నగర్ ప్రాంతంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విశేషమని చైతన్య యూత్ సభ్యులు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న కళాజ్యోతి సభ్యులు అధ్యక్షుడు రమేశ్ విశ్వకర్మ,వీరాచారి,ఆంజనేయులు యాదవ్,శ్రీకాంత్ చారి,సుమతి , రేఖా,సురేందర్, మనోజ్ చారి,మల్లారెడ్డి,బాబన్న,ఆంజనేయులువెంకటేష్, ,శ్రీను, సిద్ధిరాజ్ చారి మరియు చైతన్య యూత్ గాంధీ నగర్ కాలనీ వినాయక మండపం కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.



# యూరియా పంపిణీలో తోపులాట


**సొమ్మసిల్లిన వ్యవసాయ విస్తరణ అధికారిని**




**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్03:** యూరియా పంపిణీలో రైతులు అసహనానికి గురై జరిగిన తోపులాటలో స్థానిక మండల వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక సొమ్మసిల్లిపోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపిణీ కోసం రైతులు బారులు తీరారు.సాయంత్రం వరకు పంపిణీ జరుగుతూనే ఉంది.ఓపిక నశించిన వెనుక వరుసలో ఉన్న రైతుల తోపులాటలు జరిగాయి.ఈ తోపులాటలో తొర్రూర్ సిఐ గణేష్ పర్యవేక్షిస్తుండగా ఒత్తిడి తట్టుకోలేక కార్యాలయ శెట్టర్ కొద్దిసేపు మూశారు.అందులో ఉన్న విస్తరణ అధికారి మౌనిక సొమ్మసిల్లిపోయింది.వెంటనే విశ్రాంతి ఇచ్చి కొద్దిసేపు సపర్యలు చేయడంతో మామూలు స్థితికి వచ్చింది.దీంతో తొర్రూరు సిఐ గణేష్ వ్యవసాయ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఏ క్లస్టర్ పరిధిలో ఉండే రైతులకు ఆ క్లస్టర్ పరిధిలోనే వరుస క్రమంలో ఉంచి టోకెన్లను ఇవ్వాల్సిందిగా సూచనలు చేశారు.దీంతో మళ్లీ మళ్లీ వచ్చే రైతులకు అడ్డుకట్ట వేయవచ్చనని రైతులందరికీ యూరియాను సరఫరా చేయవచ్చునని అన్నారు. మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ .. రైతులు సంయమనం పాటించాలని యూరియా అందరికీ వస్తుందని గురువారం అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఈ నెల 5న జీపీఓలకు నియామక పత్రాలు జారీ

**గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు.**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు.ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి,ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా,భోజన సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు.వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా కి సంబందించి 151 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని.ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం



తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్03: నర్సింహులపేట మండలంలోని ఎర్రలచ్చయ్యగూడెం స్టేజి నుండి ధన్సింగ్ తండాకు వెళ్ళే దారిలో ఎస్ ఎస్ థర్డ్ లైన్ మార్గంలో పైన 11కేవీ లైన్,కింద ఎల్ టి విద్యుత్తు వైర్లు తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని ఎర్రలచ్చయ్యగూడెం (బంజర)గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గాలికి విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండడంతో విద్యుత్ శాఖ సిబ్బంది రౌతులను కట్టి ఇలా గాలికి వదిలేశారన్నారు.ఇలా ఉండడంతో గాలి వీచినప్పుడల్లా విద్యుత్ వైర్లు ఒకదానికొకటి అనుకొని వ్యవసాయ మోటార్లు,స్టార్టర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై పలుమార్లు స్థానిక విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని ఎర్రలచ్చయ్య గూడెం (బంజర)రైతులు కోరుతున్నారు.

# తొలి పూజల గణపయ్య అందరికీ సర్వసంపదల నియ్యవయ్యా..

**షాద్ నగర్ పట్టణంలోని పలు గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు గావించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయా వార్డుల కౌన్సిలర్లు**



తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03: తొలి పూజల గణపయ్య... ప్రజలందరికీ సర్వసంపదలని ఇయ్యవయ్యా అంటూ ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పట్టణములోని పలు గణపతి మండపాల వద్ద ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని గణపయ్య భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ సకల లోకాలలో తొలి పూజలు అందుకునే గణపయ్య అనుగ్రహం వలన ప్రజలందరికీ విఘ్నాలు తొలగి సర్వ సంపదలు కలగాలని, గణపయ్య ఆశీర్వచనాలతో సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వివిధ గణపతి మండపాల అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గావించడం పట్ల యూత్ సభ్యులందరినీ అభినందించారు.ఈ కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్,జూపల్లి కౌసల్య శంకర్,మానస యాదగిరి(చిన్న),చెట్ల పావని నర్సింలు,నంద కిషోర్,ఈశ్వర్ రాజు,బీఎస్ సుధీర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి,నాయకులు అందె సువర్ణ ప్రభులింగం, రమేష్,బిక్షపతి,చెరుకు శివ, జయంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాటశాల ఆకస్మిక తనిఖీ

**● జిల్లా కలెక్టర్... అద్వైత్ కుమార్ సింగ్..**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు,వంటగదిని ఆయన పరిశీలించారు.వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యూల్ వారిగా సిలబస్ పూర్తి చేయాలని,పూర్తి అయిన పాట్యమ్శాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ తనిఖీ లో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాతీయ మానవ హక్కుల మండలి (NHRC) నేషనల్ ఇన్చార్జిగా డాక్టర్ ఎలిగేటి చంద్రశేఖర్







తొలి అక్షరం/వరంగల్, సెప్టెంబర్ 3:జాతీయ మానవ హక్కుల మండలి (NHRC) తరపున కాజీపేట పట్టణానికి చెందిన డాక్టర్ ఎలిగేటి చంద్రశేఖర్ ను నేషనల్ ఇన్చార్జిగా (పబ్లిక్ రైట్స్ అండ్ సెక్యూరిటీ వింగ్) నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా సొసైటీకి ఉత్తమ సేవను అందించడానికి ట్రస్ట్ డీడ్ మరియు (NHRC) చట్టం ప్రకారం ఈ క్రింది వాగ్దానాలు చట్టబద్ధంగా వర్తిస్తాయి.మానవ హక్కులను రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి, స్త్రీలు మరియు పిల్లల హక్కులను రక్షించడానికి, రాజ్యాంగం మరియు చట్టాన్ని రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి, శ్రమ మరియు పేదలకు మద్దతు ఇవ్వడానికి, మహిళలు మరియు సాధికారత, పిల్లల సంరక్షణ మరియు రక్షణ, సామాజిక న్యాయం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది, విద్య కోసం పనిచేస్తుంది, నేరం, హింస, అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తుంది మరియు మానవులలో సమానత్వ హక్కుల కోసం పోరాడే హక్కులు, జంతు సంరక్షణ హక్కుల కోసం పనిచేస్తుంది, కుటుంబ సమస్యలలో కౌన్సెలింగ్, ప్రకృతి మరియు అటవీ సాధికారత కోసం పనిచేసే హక్కు, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఉద్యోగుల హక్కులను రక్షించే హక్కు, భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కుల కోసం పోరాడే హక్కు.ఈ వాగ్దానాలు చట్టబద్ధంగా వర్తిస్తాయి. అని (NHRC) నేషనల్ చైర్మన్ డా సంపత్ కుమార్ తెలిపారు.వరంగల్ జిల్లా ఖాజీపేట మండలం,శాంతి నగర్ కు చెందిన డాక్టర్ యెలిగేటి. చంద్రశేకర్ ను నేషనల్ ఇంచార్జ్ (పబ్లిక్ రైట్స్ అండ్ సెక్యూరిటీ వింగ్) ఇండియా అనే పదవిని అందిస్తున్నామని (NHRC) నేషనల్ చైర్మన్ తెలియజేశారు , ID NO: NHRC-IND-N-362 తో ఇది నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (NHRC)తో మీ నియామకానికి అధికారిక ధృవీకరణ,అంగీకరించిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం ఈ గౌరవం 30 ఆగస్టు 2025 05వ తేదీ నుండి తక్షణమే అమలులోకి వస్తుంది. అని అభినందనలు తెలుపుతూ మరియు జాతీయ మానవ హక్కుల మండలి (NHRC)కి స్వాగతిస్తూ,లాభాపేక్షలేని మరియు విలువైన సేవలను ఆశిస్తున్నాము.భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. అని నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇన్చార్జిగా నియమించినందుకు ఈ సంస్థ నియామలకనుగుణంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# శాశ్వత వినాయక మండపానికి విరాళం

**మండపం ఏర్పాటుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న... సమ్మిగౌడ్ సిలువేరు.**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: కేసముద్రం మండలం, చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాశ్వత వినాయక మండపం ఏర్పాటుకు తండా పెద్దలు,అసోసియేషన్ సభ్యులు గత సంవత్సరం అడగగా ఈ ఏడాది ఇస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం అడిగిన వెంటనే స్పందించి కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారు ఏర్పాటు చేసుకున్న శాశ్వత వినాయక మండపానికి విరాళం అందజేసి మాట నిలబెట్టుకున్నారు.సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ ఏకదంతుని వినాయక మండపం ఏర్పాటులో నేను భాగస్వామిని అయినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని,మీరు భక్తితో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం పట్ల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అన్నా అని అడిగిన వెంటనే స్పందించి మాకు విరాళం అందజేయడం మీ ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అందుకు మా నుండి మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని, ఇలాంటి వ్యక్తి ఏమీ ఆశించకుండా మండల కేంద్రంలోని పలు రకాల కార్యక్రమాలకు సహాయార్థం ముందుండి చేస్తున్నందుకు ఆయనకు మనం ఎల్లవేళలా తోడుండాలని,వారికి వారి కుటుంబానికి విఘ్నేశ్వరుడు విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సంపన్నులై ఉండేలా ఆ వినాయకుడి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ లాలు, బానోత్ రాజు,బానోత్ అశోక్,మాలోత్ బాలు, గుగులోత్ బాలు, బానోత్ హచ్చు,బానోతు రవి,భూక్య బాలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వరుసగా నాలుగో సారి గణేష్ లడ్డు దక్కించుకున్న చల్లా కిరణ్ యాదవ్- అనిత దంపతులు



తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 3: వేములపల్లిలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు 26 వార్షికోత్సవంలో భాగంగా గణేష్ లడ్డు వేలంపాట నిర్వహించగా వరుసగా నాలుగోసారి దక్కించుకున్న ఈసారి లడ్డు వేలంలో 50,116కు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నీలగిరి వార్తాపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చల్ల కిరణ్ యాదవ్ నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి..... ఓలేటి జ్యోతి**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ నెల 09, 10 తేదీలలో హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. పురుషులు,మహిళల కు అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, బాస్కెట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్,క్యారమ్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్,టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అన్ని శాఖల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు)ఉద్యోగులు ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 5 గంటల లోపు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440630681 నంబర్ లో సంప్రదించచ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్‌లో 5వ తరగతి ప్రవేశ ప్రకటన

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 3: తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏటూరునాగారంలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దేహాదారుఢ్య నైపుణ్య పరీక్షను సెప్టెంబర్ 8 మరియు 9వ తేదీలో నిర్వహించబడునని కావున ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, కులము,ఆదాయము సర్టిఫికేట్ నాలుగు కలర్ ఫోటోలను తీసుకొని టి జి టి డబ్ల్యూ ఆర్ స్పోర్ట్స్ బాయ్స్ స్కూల్ ఏటూరునాగారం నందు ఉదయం 8:00 గంటలకు హాజరుకావాలని ములుగు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ టి. హరిసింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత: 4వ తరగతి పాస్ అయి ఉండాలి, ఐదో తరగతి చదువుతున్న వారు కూడా అర్హులు. పాత వరంగల్ జిల్లా విద్యార్థులందరూ అర్హులే.సీట్లు రోస్టర్ విధానము: ఎస్టి- 58, ఎస్సీ-05, బీసీ-05, ఓసి-05, మైనార్టీ-5, గురుకుల ఉద్యోగులకు-01, స్పోర్ట్స్ కోట -01 మొత్తం 80......సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9441619409, 9449448157, 8096484759, 9866850347.

# కెసిఆర్ వదిలిన బాణం కవిత

**జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్. వరంగల్. వీసం సురేందర్ రెడ్డి**



తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 03: తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు అవినీతి చేసి వచ్చిన డబ్బులను తండ్రి కెసిఆర్ బిడ్డ కవిత అన్న కేటీఆర్ బావ హరీష్ రావు సంతోష్ కుమార్ దోపిడీ చేసి ఇప్పుడు పంపకాల్లో విభేదాలు వచ్చి బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జైలుకు వెళ్తామని భయం తో రాష్ట్ర ప్రజల మీడియా దృష్టిని మళ్లించడానికి కేసీఆర్ కవిత కలిసి కొత్త డ్రామా ఆడుతున్నారు. టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పుడో శాశ్వతంగా సస్పెండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వారు దోచుకున్న దొంగతనం గురించి ఒకరి మీద ఒకరు బహిరంగ విమర్శలు చేసుకోవడం త్వరలోనే మనం చూస్తాం. త్వరలో కెసిఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం జరుగు తుంది. కవిత వాక్యలు కేంద్ర ప్రభుత్వం సిబిఐ సుమోటగా స్వీకరించి వారిని జైలుకి పంపాలని అన్నారు.